


వీణవంక నర్సింగాపూర్ శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపాలంకరణ వద్ద మహిళలు

పెన్షన్ల పెంపు ఎప్పుడో?

- 'చేయూత' కోసం అర్హుల ఎదురుచూపులు
- ఐదేళ్ల నుంచి పేరుకుపోతున్న దరఖాస్తులు



కరీంనగర్ టౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): తాము అధికారంలోకి రాగానే ఆసరా పెన్షన్ల లబ్ధిదారులకు ఇస్తున్న పెన్షన్లు పెంచడంతోపాటు అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్లను మంజూరు చేస్తామని కాంగ్రెస్ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చింది. 2023 డిసెంబరు 9న అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌సర్కార్ ఇప్పటి వరకు పెన్షన్ల మొత్తాలను పెంచే విషయంలోకానీ, కొత్త పెన్షన్ల మంజూరు విషయంలో ఎలాంటి ప్రకటన చేయడం లేదు. దీంతో నిత్యం అనేక మంది పెన్షన్ల కోసం కార్యాలయాల చుట్టూ, అధికారుల చుట్టూ తిరుగుతూ అర్జీలు సమర్పిస్తూనే ఉన్నారు. జిల్లాలో అర్హులైన వారు కొత్త పెన్షన్ల కోసం ఆశతో ఎదురుచూస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆసరా పథకంలో భాగంగా లబ్ధిదారులకు 2,016 రూపాయలను ప్రతినెలా అందించింది. 2023 ఎన్నికల సమయంలో దివ్యాంగుల పెన్షన్ మొత్తాన్ని 3,016 నుంచి 4,016కు పెంచింది. తాము అధికారంలోకి వస్తే దివ్యాంగులకు 6,016, ఇతరులకు 4,016 రూపాయల చొప్పున పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 23 నెలలు గడుస్తున్నా కొత్త పెన్షన్లను మంజూరుచేయలేదు. పెన్షన్ మొత్తాన్నీ పెంచలేదు.

● సైట్ ఓపెన్ కావడం లేదంటూ..

2020లో ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆసరా పెన్షన్‌కు అర్హత వయస్సును 57 ఏళ్లకు తగ్గించడంతో చాలా మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఆ తర్వాత కొద్ది రోజులకే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకు నేందుకు సైట్ ఓపెన్ కాకపోవడంతో ఆఫ్ లైన్‌లోనే దరఖాస్తు చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 2,500 మందిని లబ్ధిదా రులుగా ఎంపిక చేసినా వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదు. సైట్ ఓపెన్‌కాక పోవడంతో ఐదేళ్లుగా ఎంతో మంది మున్సిపాలిటీలు, ఎంపీడీవో కార్యాలయాలు, కలెక్టర్ కార్యాలయాల్లో దరఖాస్తులు చేసు కుంటూనే ఉన్నారు. జిల్లాలో ప్రస్తుతం 1,37,772 మంది పెన్షన్‌దారులు వివిధ కేటగిరీల ద్వారా లబ్ధి పొందుతున్నారు. వీరంతా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ మొత్తాన్ని రెట్టింపు చేయాలని కోరుతున్నారు. నగరపాలక సంస్థలో దాదాపు నాలుగు వేల మందిని అర్హులుగా ఎంపిక చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో వారంతా కొత్త పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్నారు. ఆన్‌లైన్‌లో సైట్ (మిగతా 8వ పేజీలో)

కార్తీక పౌర్ణమి పరవశం


పాతబజార్ శివాలయంలో దీపంతో మహిళ

- ఆలయాల్లో భక్తుల సందడి
- వ్రతాలు, పూజలు, దీపారాధన

కరీంనగర్ కల్చరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని గురుద్వారాలో బుధవారం పౌర్ణమి పురస్కరించుకొని గురునానక్ దేవ్‌జీ మహారాజ్ జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.కొన్ని రోజులుగా గురుద్వారా ప్రబంధక్ కమిటీ ఆధ్వర్యంలో గురువాణి, ప్రత్యేక కీర్తనలు, నగర వీధుల మీదుగా ఊరే గింపు నిర్వహించారు. జయంతి సందర్భంగా సిక్కు మత గురువులు ప్రత్యేక ప్రార్థనలు చేసి కీర్తనలు ఆలపించారు. ప్రత్యేక ప్రార్థనల కోసం లూథియానా నుంచి కర్లేచన్‌సింగ్ హాజర య్యారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో కమిటీ అధ్యక్ష కార్యదర్శులు హర్మిందర్ సింగ్, యశ్‌పాల్‌సింగ్, జగ్బీర్‌సింగ్ ఖల్సా, ప్ర. ధాన గ్రంథి తేజేందర్‌సింగ్, ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

● ఇల్లందకుంటలో..

ఇల్లందకుంట: ఇల్లందకుంట మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆల యంలో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా అభిషేకాలు, అర్చనలు చేశారు. సాయం త్రం ఆలయంలో భక్తులు కార్తీక దీపాలు వెలి గించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులను గరుడ వాహనంపై అధిరోహించి ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు, ఈవో సుధాకర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


పాతబజార్ శివాలయంలో శివలింగానికి విశేషాలంకరణ


శివాలయం ఆవరణలో దీపాలను వెలిగిస్తున్న మహిళలు


భక్తులతో కిక్కిరిసిన ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి ఆలయం

భక్తిశ్రద్ధలతో గురునానక్ జయంతి


గురుద్వారాలో ప్రార్థనలు చేస్తున్న సిక్కు మతస్తులు

కరీంనగర్ కల్చరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని గురుద్వారాలో బుధవారం పౌర్ణమి పురస్కరించుకొని గురునానక్ దేవ్‌జీ మహారాజ్ జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కొన్ని రోజులుగా గురుద్వారా ప్రబంధక్ కమిటీ ఆధ్వర్యంలో గురువాణి, ప్రత్యేక కీర్తనలు, నగర వీధుల మీదుగా ఊరేగింపు నిర్వహించారు. జయంతి సందర్భంగా సిక్కు మత గురువులు ప్రత్యేక ప్రార్థనలు చేసి కీర్తనలు ఆలపించారు. ప్రత్యేక ప్రార్థనల కోసం లూథియానా నుంచి కర్లేచన్ సింగ్ హాజరయ్యారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో కమిటీ అధ్యక్ష కార్యదర్శులు హర్మిందర్‌సింగ్, యశ్‌పాల్‌సింగ్, జగ్బీర్‌సింగ్ ఖల్సా, ప్రధాన గ్రంథి తేజేందర్‌సింగ్, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): సీనియర్ మహిళల సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలను ఈ నెల 6న అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన వేణుగోపాల్ ఓ ప్రక టనలో తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళా క్రీడాకారులు 6న మధ్యాహ్నం 2 గంటలకు అంబేద్కర్ స్టేడియంలో హాజరుకా వాలన్నారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, స్కూల్ గేమ్స్, యూనివర్సిటీస్ విభాగాల్లో పాల్గొన్న క్రీడకారిణులకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటే క్రీడాకారులను ఈ నెల 7 నుంచి జగిత్యాల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. అర్హత ధ్రువ పత్రాలతో ఎన్ఐఎస్ కోచ్ అంజన సాయి వద్ద రిపోర్టు చేయాలని, వివరాలకు 6281774073 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చెల్పూరి రాము


సైదాపూర్ మండలం సోమారం గ్రామ శివారులో దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలిస్తున్న చెల్పూరి రాము

సైదాపూర్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): మొంథా తుపాన్ ప్రభావంతో పంట నష్టపోయిన పత్తి రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగా ఆదుకోవాలని పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చెల్పూరి రాము డిమాండ్ చేశారు. సైదాపూర్ మండలంలోని గర్రెపల్లి, సోమారం, ఎక్లాస్‌పూర్ గ్రామాల్లో వర్షం ప్రభావంతో దెబ్బతిన్న పత్తి పంటలను ఆయన రైతు సంఘం నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పత్తిపంట సాగు చేస్తే చేతికి వచ్చే సమయంలో తుపాన్ వచ్చి రైతులు నష్ట పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఎకరాకు 50 వేల రూపాయల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే పంట నష్టంపై సర్వే నిర్వహించాలన్నారు. పత్తికి మద్దతు ధర పెంచాలన్నారు. కార్యక్రమంలో పత్తి రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుండేటి వాసుదేవ్, రైతులు ఎండీ హుస్సేన్, ఓదెలు, మల్లయ్య, సతీష్, భూమయ్య పాల్గొన్నారు.

ఎల్ఎండీ నుంచి కొనసాగుతున్న నీటి విడుదల


ఎల్ఎండి రెండు స్పీల్ వే గేట్ల నుంచి దిగువకు విడుదల అవుతున్న నీరు

తిమ్మాపూర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): దిగువ మానేరు జలాశయం నుంచి నీటి విడుదల కొనసాగుతోంది. ఎల్ఎండి పూర్తి స్థాయి నీటి మట్టం 24.034 టిఎంసిలు కాగా ప్రస్తుతం 23.947 టిఎంసిల నీరు నిల్వ ఉంది. మోయతుమ్మెద వాగు నుంచి వస్తున్న 4,254 క్యూసెక్కుల నీరు ఎల్ఎండీ లోకి వస్తుండగా, రెండు స్పీల్ వే గేట్ల నుంచి నాలుగు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు.

రైస్‌మిల్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి


సంఘీభావం ప్రకటిస్తున్న సీఐటీయూ నాయకులు

భగత్‌నగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): రైస్‌మిల్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించా లని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి డిమాండ్ చేశారు. నగరంలోని ముకుంద లాల్ మిశ్రా భవన్‌లో సీఐటీ యూ అనుబంధ కరీంనగర్ రైస్, ఆయిల్, సీడ్‌మిల్స్ ఆపరేటర్స్ లేబర్ యూనియన్ జిల్లా 11వ మహాసభలు బుధవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ జిల్లా కేం ద్రంలో వంద పడకల ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలన్నారు. పీఎఫ్ క్లెయిమ్స్, పెన్షన్స్‌లో వస్తున్న సమస్యలను రైస్‌మిల్లర్స్ పరిష్కరిం చాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలను 26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. 18 సంవత్సరాలు గడుస్తున్నా రైస్‌మిల్ ఆపరేటర్ల కనీస వేతన జీవో సవరణకు నోచుకోలేద నానరు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని విమర్శించారు. సదాశివపల్లి చౌరస్తా వద్ద జంక్షన్‌ను ఏర్పాటు చేసి ట్రాఫిక్ పోలీసులను నియమించాలన్నారు.

● జిల్లా కమిటీ ఎన్నిక

రైస్‌మిల్, ఆయిల్ సీడ్ మిల్స్ ఆపరేటర్స్ లేబర్ యూనియన్ జిల్లాఅధ్యక్షులుగా గీట్ల ముకుందరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చల్ల లక్ష్మణ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సీహెచ్ భద్రయ్య, గట్టు సతీష్, ఎడ్ల మల్లారెడ్డి, దండు నర్సయ్య, కార్యదర్శులుగా కొప్పుల శంకర్, చల్ల చంద్రారెడ్డి, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, ఎం వెంకటేష్, బైరం సమ్మయ్య, కోశాధికారిగా ఎస్ రమేష్, పది మంది కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు.



ఇంటింట చదువు.. ఊరికి వెలుగు

- మహిళా సంఘాలలోని నిరక్షరాస్యులకు చదువు

7

నేటి నుంచి పత్తి కొనుగోళ్లు బంద్

- జిన్నింగ్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి

7

అసంపూర్తిగా డైనింగ్ హాల్

- మధ్యాహ్న భోజనానికి ఇబ్బందులు

గంగాధర, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): అధికారుల నిర్లక్ష్యంతో అభివృద్ధి పనులు అసంపూర్తిగా నిలిచిపోతున్నాయి. గంగాధర మండలం కురిక్యాల పాఠశాలలో గత ప్రభుత్వం మన ఊరు, మన బడి పథకంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసింది. ఇందులో భాగంగా విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేందుకు 12 లక్షల రూపాయలతో డైనింగ్ హాల్ నిర్మించాలని నిర్ణయించి పనులు ప్రారంభించారు. డైనింగ్ హాల్‌ను గోడల వరకు నిర్మించిన కాంట్రాక్టర్ మధ్యలోనే వదిలేశాడు. మూడేళ్లుగా డైనింగ్‌హాల్ పనులు అసంపూర్తిగా మిగిలిపోయింది. ఈ పాఠశాలలో విద్యార్థులు స్టడీ హవర్ కోసం గతంలో చెట్లు నాటగా అవి వృక్షాలుగా పెరిగాయి. ఈ చెట్లపై వందల సంఖ్యలో కోతులు చేరి విద్యార్థుల చదువుకు ఆటంకం కలిగిస్తున్నాయి. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులపైకి ఎగబడి దాడులు చేస్తున్నాయి. డైనింగ్ హాల్ పూర్తి చేస్తే కోతుల బెడద తప్పుతుందని విద్యార్థులు అంటున్నారు. అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న డైనింగ్ హాల్‌ను పూర్తి చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.


కురిక్యాల పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న డైనింగ్ హాల్

కేబుల్ బ్రిడ్జి జంక్షన్ రోడ్డుకు మరమ్మతులు


కేబుల్ బ్రిడ్జి జంక్షన్ వద్ద మరమ్మతులు చేపడుతున్న కూలీలు

కరీంనగర్ టౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ కేబుల్ బ్రిడ్జి రోడ్డుకు ఎట్టకేలకు అధికారులు మరమ్మత్తులు ప్రారంభించారు. ఈ జంక్షన్ వద్ద రోడ్డు దెబ్బతిని అనేక ప్రమాదాలు జరిగాయి. చాలా మంది తీవ్ర గాయాలకు గురికాగా, కొంత మంది ప్రాణాలను కూడా కోల్పోయారు. బ్రిడ్జి నిర్మాణం చేసిన తర్వాత ఏడాది తిరుగక ముందే రోడ్డు దెబ్బతినగా పలుమార్లు పైపైనే మరమ్మత్తులు చేసి వదిలివేయడంతో కొద్దిరోజులకే దెబ్బతింటోంది. ప్రమాదాలు జరగడం, ప్రజలు ఫిర్యాదులు చేయడం తంతుగా మారింది. బుధవారం ఎట్టకేలకు బ్రిడ్జికి వెళ్లే దారిలోని గుంతలను కార్మికులు శుభ్రం చేసి మరమ్మతులు ప్రారంభించారు.

ఆన్‌లైన్‌లో రూ.1.15లక్షల సైబర్ మోసం

- ఆకర్షణీయ వస్తువుల పేరుతో మహిళకు టోకరా

వేములవాడ టౌన్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): సామాజిక మాధ్యమాల ద్వారా ఆకర్షణీయమైన వస్తువులను తక్కువ ధరకే అందిస్తామంటూ మోసానికి పాల్పడుతున్న సైబర్ నేరస్తుల వలకు చిక్కి వేములవాడ పట్టణంలోని ఓ మహిళ మోసపోయింది. ఈ సంఘటనపై బాధిత మహిళ భర్త కొమ్ము నటరాజ్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ వీరప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... సామాజిక మాధ్యమంలో రూ. 999 కే ఆకర్షణీయమైన వస్తువుల విక్రయిస్తున్నట్లు ముందుగా పోస్ట్‌పెట్టారు. అది చూసిన బాధిత మహిళ సదరు నంబర్‌కు రూ.999 పంపింది. తర్వాత పలు దఫాలుగా ఆమె నుంచి మరికొంత డబ్బులు రాబట్టారు. చాటింగ్ ద్వారా బాధిత మహిళ ఫోన్‌ను హ్యాక్ చేసి ఆమె ఖాతాలో ఉన్న రూ.1.15లక్షలు నగదు కాజేశారు. దీంతో బాధిత మహిళ పోలీసులను ఆశ్రయించింది.

ఆర్థిక ఇబ్బందులతో ఒకరి ఆత్మహత్యాయత్నం

కోనరావుపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మ్యాదరి మధుకర్ (48) ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డిపేటలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. బాధితుడికి భార్య రాధిక ఉన్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

ఓదెల, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని భీమరపల్లిలో మంగళవారం రాత్రి భీమరి భూమయ్య(87) అనే వృద్ధుడు ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ కిషన్ తెలిపారు. భూమయ్య ఐదేళ్ల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. జీవితంపై విరక్తిచెందిన భూమయ్య మంగళవారం రాత్రి తన ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అందని టార్పాలిన్లు

- అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో తడుస్తున్న ధాన్యం
- ఇబ్బందులు పడుతున్న రైతులు



ఎండపల్లి మండలంలోని కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం

ఎండపల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చాక అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు అవసరమైన టార్పాలిన్లు లేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఓ వైపు మొంథా తుపాన్ వల్ల కొన్ని గ్రామాల్లో వరి నేల మట్టం కాగా మరికొన్ని గ్రామాల్లో ధాన్యం తడిసి మొలకెత్తింది. ఎండపల్లి మండ కేంద్రంలో 20 రోజుల క్రితం వరి కోతలు ప్రారంభం అయ్యాయి. రైతులు నేరుగా మార్కెట్‌లోకి ధాన్యాన్ని తరలిస్తున్నారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో సొసైటీల ద్వారా, మరి కొన్ని గ్రామాల్లో ఐకేపీల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్నారు. మార్కెట్ల ద్వారా వచ్చిన కమీషన్‌తో టార్పాలిన్లు సమకూర్చాల్సి ఉన్నా అందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సబ్సిడీపై వ్యవసాయశాఖ ద్వారా 50 నుంచి 60 శాతం రాయితీపై అందించేది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ పథకం నిలిపివేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.



●రైతులపై ఆర్థిక భారం

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 60శాతం సబ్సిడీతో 1000 రూపాయలకే టార్పాలిన్ అందించేది. అనంతరం ఈ పథకం నిలిపివేయడంతో రైతులపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. రైతులు పంటను కాపాడుకునేందుకు అత్యవసర పరిస్థితుల్లో వేరే రాష్ట్రం నుంచి వచ్చిన వ్యాపారుల వద్ద టార్పాలిన్లను రోజుకు 30 నుంచి 40 రూపాయలు చెల్లించి రైతులు అద్దెకు తీసుకుంటున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి రైతులకు సబ్సిడీపై టార్పాలిన్లు అందించాలని పలువురు అన్నదాతలు కోరుతున్నారు.

అధికారుల దృష్టికి తీసుకెళ్తాం

-ఏవో మహేష్, ఎండపల్లి మండలం

రాయితీపై టార్పాలిన్లను అందించాలని రైతులు కోరుతున్నారు. పథకం రద్దయినట్లు రైతులకు చెబుతున్నా రాయితీపై టార్పాలిన్లు కావాలని అడుగుతున్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తే రైతులకు అందిస్తాం. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడికి గాయాలు

ధైబెంకఛయిన్‌లలీ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): డ్యూటీకి వెళ్తున్న సింగరేణి కార్మికుడిని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో గాయాలపాలయ్యాడు. గోదావరిఖని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కోట ప్రదీప్‌కుమార్ (27) గాయపడ్డాడు. మంచిర్యాలకు చెందిన ఆడ్రియాల ప్రాజెక్టులో ప్రదీప్‌కుమార్ బదిలీవర్కర్‌గా పనిచేస్తున్నాడు. ఉదయం తన ద్విచక్ర వాహనంపై గనికి వెళ్తున్న క్రమంలో సుందిల్ల మూలమలుపు వద్ద మంథని నుంచి గోదావరిఖనికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రదీప్ కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు.

చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

వీణవంక, నవంబరు5(ఆంధ్రజ్యోతి): మండలంలోని మామిడాలపల్లి గ్రామ పరిధిలోని గొల్లపల్లికి చెందిన బోయిని లచ్చమ్మ (94) అనే వృద్ధురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. పోలీసుల వివరాల ప్రకారం... గతంలో లచ్చమ్మ కొడుకు మృతి చెందడంతో బాధతో ఉండేది. అక్టోబర్ 27వ తేదీన కొడుకు సమాధి వద్దకు వెళ్లి అక్కడే కార్ పాలిష్ తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది.

విద్యార్థులకు గడ్డి మందు ఎక్కడిది ?

విచారణ చేపట్టిన అధికారులు

జమ్మికుంట రూరల్, నవంబరు 05 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంటలోని ఎస్సీ పాఠశాలకు చెందిన ఇద్దరు తొమ్మిదవ తరగతి విద్యార్థులు ప్రిన్సిపాల్ కొట్టడని గడ్డి మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటనలో విద్యార్థులకు గడ్డి మందు ఎక్కడి నుంచి వచ్చిందనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం విద్యార్థులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విద్యార్థులు మాత్రం పాత వ్యవసాయ మార్కెట్ రోడ్డులోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో గడ్డి మందు కొనుగోలు చేశామని పోలీసులకు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ ఆగ్రహంగా ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే ఫర్టిలైజర్ దుకాణదారుడిని గుర్తించినట్లు సమాచారం. విద్యార్థులు కోలుకున్న వెంటనే ఫర్టిలైజర్ దుకాణదారుడిని పోలీసులు అదుపులోకి తీసుకోనున్నట్లు తెలిసింది.

కిడ్నాప్ కలకలం

● కూతురి కిడ్నాప్‌నకు యత్నం.. తల్లిదండ్రులపై కేసు

జగిత్యాల, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి వద్ద బుధవారం కిడ్నాప్ కలకలం రేపింది. తన తల్లిదండ్రులు కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించారని ఆరోపిస్తూ బుధవారం ఓ యువతి వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధితురాలి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌కు చెందిన తమ్మిశెట్టి ప్రియాంక అనే యువతి జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం రాజక్కపల్లి గ్రామానికి చెందిన మర్రి రాకేశ్ అనే యువకుడు ఆరు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. కులాలు వేరు కావడంతో వీరి ప్రేమను ప్రియాంక తల్లిదండ్రులు అంగీకరించలేదు. దీంతో ఈ సంవత్సరం జూలై 27వ తేదీన ప్రియాంక, రాకేశ్‌లు పెద్దలను ఎదిరించి వివాహం చేసుకున్నారు. ఓసీ కులానికి చెందిన రాకేశ్ వేరే కులానికి చెందిన వాడు కావడంతో ప్రియాంక తల్లిదండ్రులు ఈ వివాహాన్ని వ్యతిరేకించారు. ప్రియాంక రాజక్కపల్లిలోని అత్తగారి ఇంట్లో భర్త రాకేశ్‌తో కలిసి ఉంటోంది. ప్రియాంకతో ఆమె తల్లిదండ్రులు తరచూ సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ యోగక్షేమాలు తెలుసు కుంటున్నారు. గర్భవతి అయిన ప్రియాంకను ఆసుపత్రిలో చూపిస్తామని తల్లిదండ్రులు నమ్మించారు. బుధవారం జగిత్యాల ఆసుపత్రిలో ప్రియాంకకు ఆరోగ్య పరీక్షలు చేయించారు. తిరుగు ప్రయాణంలో ఎండపల్లి మండలం రాజారాంపల్లి వద్ద గ్రామానికి రాజక్కపల్లి వెళ్లడానికి మరో బస్సు కొరకు వేచి ఉన్నారు. ఆ సమయంలో ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ప్రియాంకను ఓ నవీన బంధువుతో కలిసి తల్లిదండ్రులు కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన ప్రియాంక స్థానికుల సహాయంతో తప్పించుకుంది. తల్లిదండ్రులతో తనకు, భర్త రాకేశ్‌కు ప్రాణహాని ఉందని ప్రియాంక ఆవేదన వ్యక్తం చేసింది. ప్రియాంక ఇచ్చిన ఫిర్యాదు మేరకు తల్లిదండ్రులు తమ్మిశెట్టి పద్మ, తమ్మిశెట్టి వెంకటేశ్, బాధితురాలి అక్క, భర్త గుంజె కుమార్‌లపై వెల్గటూరు ఎస్ఐ ఉమాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బాధితురాలు ప్రియాంక

తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారసులదే

జగిత్యాల అగ్రికల్చర్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారసులదేనని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్‌ను పేర్కొన్నారు. జిల్లా కేంద్రంకు చెందిన కంచెటి నారాయణ, నర్సమ్మ దంపతులను వారి కుమారులు పట్టించుకోవడం లేదు. దీంతో వృద్ధులు హరిఅశోక్‌కుమార్‌ను కలువగా రాత్రి తన ఇంట్లోనే ఆశ్రయం కల్పించారు. మరునటి రోజు బుధవారం ఉదయం నర్సమ్మ, నారాయణ కుమారులను, కోడళ్లను అసోసియేషన్ కౌన్సిలింగ్ కేంద్రానికి పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆ వృద్ధ దంపతుల కొడుకులు, కోడళ్లు క్షమాపణ చెప్పి, సమ్మతి పత్రంను అసోసియేషన్‌కు రాసిచ్చి వారిని ఇంటికి తీసుకొని వెళ్లారు. తమ న్యాయం చేసిన అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ వారు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీరాంసాగర్‌కు తగ్గిన వరద

జగిత్యాల, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద నీరు రావడం బుధవారం తగ్గుముఖం పట్టింది. ఎగువ ప్రాంతం నుంచి 21,954 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. 4 వరద గేట్లు ఎత్తి దిగువ గోదావరిలోకి 12,500 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలకు ప్రస్తుతం 80.501 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాకతీయ కాలువ, సరస్వతీ కాలువ, మిషన్ భగీరథ, వరద కాలువ, ఐఠరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 28,204 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఇందులో ఎస్కేప్ గేట్ల ద్వారా 8 వేలు, సరస్వతీ కాలువకు 650, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

సుల్తానాబాద్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నీరుకుల్ల బ్రిడ్జిపైన బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అయ్యప్పభక్తులు తీవ్రంగా గాయపడ్డారు. బైక్‌పై వస్తున్న అయ్యప్పభక్తులను కారు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. మానకొండూరు మండలం వేగురుపల్లి గ్రామానికి చెందిన బత్తిని వీరస్వామి, నందిరెడ్డి రామిరెడ్డి అయ్యప్పమాల వేసుకోవడానికి బుధవారం ఉదయం లక్షెట్టిపేట సమీపంలోని గూడెంగుట్టకు వెళ్లారు. అక్కడ మాల వేసుకుని వేగురుపల్లికి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల బ్రిడ్జి మీద కారు బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వీరస్వామికి, రామిరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని 108ద్వారా సుల్తానాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా వీరస్వామికి తలకు తీవ్ర గాయాలై, మోకాలు కిందభాగం దెబ్బతినగా, రామిరెడ్డికి కుడి కాలు తొంటి విరిగింది. మెరుగైన చికిత్స కోసం వారిని కరీంనగర్‌కు తరలించారు. సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి, ప్రమాద కారణాలు తెలుసుకున్నారు.



గాయపడ్డ వీరస్వామి, రామిరెడ్డి

జీవితంపై విరక్తి చెంది మహిళ ఆత్మహత్య

జూలపల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోనరావుపేట గ్రామానికి చెందిన గుండ లలిత(45) అనే మహిళ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది బుధవారం ఆత్మహత్య చేసుకుంది. గ్రామస్థులు, పోలీసులు అందించిన సమాచారం మేరకు.. గుండ లలిత మాడేళ్ల క్రితం తీవ్రమైన అనారోగ్యానికి గురైంది. ఎన్ని ఆసుపత్రులు తిరిగినా నయం కాకపోవడంతో ఆమెకు ఆందోళనకు గురయ్యింది. ఇక తన ఆరోగ్యం బాగుపడదేమోనని బాధతో జీవితంపై విరక్తి చెందిన లలిత వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లింది. ఎంతకూ రాకపోవడంతో కుటుంబసభ్యులు వెళ్లి చూడగా సమీపంలోని బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలికి భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతురాలు భర్త గుండ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సనత్‌కుమార్ పేర్కొన్నారు.

పోలీసుల అదుపులో జ్యూవెల్లరీ దొంగ

● బంగారం, వెండి, ఆటో, నగదు స్వాధీనం

జమ్మికుంట రూరల్, నవంబరు 05 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట పట్టణంలోని జ్యువెల్లరీ షాపుల్లో దొంగతనానికి పాల్పడిన ఓ దొంగను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం జమ్మికుంట పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ సీఐ ఎస్ రామకృష్ణగౌడ్‌తో కలిసి హుజురాబాద్ ఏసీపీ మాధవి దొంగతనానికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెంకు చెందిన సోమ సారయ్య 2010లో తన భార్యను హత్య చేసిన సంఘటనలో జీవిత ఖైదు పడింది. జైల్లో తోటి ఖైదీలతో దొంగతనాలు చేసి సులభంగా డబ్బు సంపాదించవచ్చని తెలుసుకున్నాడు. సత్ప్రవర్తన కింద బయటకు వచ్చాడు. ప్యాసింజర్ ఆటో కొనుగోలు చేసి జీవనోపాధి పొందుతున్నాడు. ఆటో ద్వారా వచ్చే డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనం చేయాలని నిశ్చయించుకున్నాడు. ఇటీవల జమ్మికుంటలో రెండు జ్యూవెల్లరీ షాపులు, స్కూళ్లలో దొంగ తనాలు జరిగాయి. పోలీసులు తనిఖీలు చేపడుతుండగా అనుమానస్పద స్థితిలో సారయ్య పట్టుబడ్డాడు. పోలీసులు ప్రశ్నించగా చేసిన దొంగతనాలు ఒప్పుకున్నాడు. అతడి వద్ద నుంచి కిలోన్నర వెండి, ఐదు తులాల బంగారం, రూ.38వేల నగదు, ప్యాసింజర్ ఆటో స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.



నిందితుడి అరెస్ట్ చూపుతున్న పోలీసులు

తల్లిదండ్రులకు బాలుడి అప్పగింత

కరీంనగర్ క్రైం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి పారిపోయిన అస్సాంకు చెందిన బాలుడి(17)ని కరీంనగర్ బాలల సంక్షేమ సమితి (సీడబ్ల్యూసీ), శిశు సంక్షేమ అధికారులు బుధవారం తల్లితండ్రులకు అప్పగించారు. అక్టోబరు 31న అస్సాంకు చెందిన బాలుడు ఇంట్లో గొడవలతో పారిపోయి కరీంనగర్ వచ్చాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు చైల్డ్ హెల్ప్‌లైన్ నంబరు 9490881098కు ఫోన్ చేసి సమాచారం అందించారు. వారి కుమారుడు కొత్తపల్లి మండలం బావుపేట గ్రానైట్ క్వారీలో ఉన్నట్లు తెలిపారు. వెంటనే సీడబ్ల్యూసీ కోఆర్డినేటర్ సహాయంతో బాలుడిని రెస్క్యూ చేసి బాలల సంక్షేమ సమితి ఎదుట హాజరు పరిచారు. బుధవారం ఉదయం తల్లిదండ్రులకు అప్పగించారు. కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు రేండ్ల కళింగ శేఖర్, రాధ, విజయ్, డీసీపీవో పర్వీన్, చైల్డ్‌హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ సంపత్, వర్షిత్ మహేష్, సీడబ్ల్యూసీ డీఈవో అనూష,ఓపెన్ షెల్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్ఎంపీపై కేసు నమోదు

తిమ్మాపూర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోరండ్ల గ్రామంలో ఆర్ఎంపీ కాసం రవీందర్‌రెడ్డి తగిన అర్హత లేకున్నా చట్ట విరుద్ధంగా క్లినిక్ ఏర్పాటు చేసుకుని వైద్యం అందిస్తున్నాడని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ యెగ్గెని శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్ఎండీ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈ ఏడాది జూలై 5న నిర్వహించిన తనిఖీల్లో పోరండ్ల గ్రామంలో కాసం రవీందర్ రెడ్డి ఎంబీబీ ఎస్ అర్హత లేకుండా చట్ట విరుద్ధంగా క్లినిక్ నడుపుతున్నట్లు తేలింది. దీంతో అతనిపై జాతీయ వైద్య కమిషన్ చట్టం 2019(ఎన్ఎంసీ యాక్ట్), రాష్ట్ర వైద్య చట్టాల ప్రకారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ఎండీ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. నకిలీ వైద్యులను అరికట్టే దిశలో ఇది కీలకమైన అడుగు అని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్‌శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లేదా ఎన్ఎంసీలో నమోదు పొందిన వైద్యులకే వైద్యం చేయడానికి హక్కు ఉందని, ప్రజలు, అధికార యంత్రాంగం అర్హత లేని వైద్యుల గురించి వెంటనే నివేదించాలాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



క్లినిక్‌ను తనిఖీ చేస్తున్న తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు(ఫైల్)

రోడ్డు వెంట ధాన్యం.. తప్పిన ప్రమాదం

పెద్దపల్లి రూరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కనగర్తి గ్రామ శివారు వద్ద దర్గారం- పెద్దపల్లి ప్రధాన రహదారిపై రైతులు ధాన్యాన్ని రోడ్డుపై ఆరబోయడంతో మంగళవారం రాత్రి ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దర్గారం మండల కేంద్రానికి చెందినవాడు ట్రాలీలో పెద్దపల్లికి మొక్కజొన్నలు తీసుకెళ్లి విక్రయించి రాత్రి సమయంలో తిరిగి ఇంటికి వస్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డుపై ఆరబోసిన ధాన్యం కుప్ప వద్దకు చేరుకోగానే ఎదురుగా లారీ రావడంతో దానిని తప్పించే ప్రయత్నంలో ధాన్యం కుప్పపైకి ట్రాలీ దూసుకెళ్లింది. ట్రాలీలో ప్రయాణిస్తున్న వ్యక్తులకు గాయాలైనట్లు తెలిపారు. సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని పెద్దపల్లి రూరల్ పోలీసులు తెలిపారు.



ధాన్యం కుప్పపైకి దూసుకెళ్లిన ట్రాలీ

ధాన్యం ఆరబోతలో వివాదం

● ముగ్గురిపై కేసు

వీర్నపల్లి(ఎల్లారెడ్డిపేట), నవంబరు 5(ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఆరబోతకు ఇరు వర్గాల నడుమ చోటు చేసుకున్న స్థల వివాదంలో వీర్నపల్లి మండల జవహర్‌లాల్‌నాయక్ తండాకు చెందిన మాలోతు నిర్మల, భూక్య మంజుల అదే గ్రామానికి చెందిన భూక్య మంజుల ఆతని భర్త రవిలపై కేసు నమోదు చేశామని ఎస్ఐ లక్ష్మణ్ బుధవారం తెలిపారు. గ్రామంలోని కొనుగోలు కేంద్రానికి మాలోతు నిర్మల, ఆతని భర్త రవిలు ధాన్యం ఆరబోసుకొనేందుకు స్థలం కోసం గొడవకు దిగారు. ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ లక్ష్మణ్ వివరించారు.

అనారోగ్య కారణాలతో వృద్ధుడి ఆత్మహత్య

కోనరావుపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్య కారణాలతో ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడు. కోనరావుపేట ఎస్సై ప్రశాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మామిడిపల్లికి చెందిన పెదత నవల్లి రాజయ్య(85) అనే వృద్ధుడు అనారోగ్య కారణాల వల్ల జీవితం మీద విరక్తి చెంది బుధవారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుమారుడు కనకయ్య పోలీస్‌స్టేషన్‌లో అనారోగ్య కారణాల వల్ల ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదు చేశాడు. ఎస్సై ప్రశాంత్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య, ఆరుగురు కుమారులు ఉన్నారు.



రాజయ్య (ఫైల్)

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కరీంనగర్ క్రైం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లి రైల్వేగేట్ వద్ద బుధవారం పట్టుకున్నట్లు రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. వల్లంపహాడ్ శివారులోని వాగు నుంచి ఇసుకను తరలిస్తున్నారని పేర్కొన్నారు. డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ముత్తారం మండలం ఓడేడులో..

ముత్తారం: మండలంలోని ఓడేడు గ్రామంలో బుధవారం తెల్లవారుజామున అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం... ఓడేడు గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా రెండు ఇసుక ట్రాక్టర్లను ఆపి తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారి వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో పాటు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. వెంటనే ట్రాక్టర్ల డ్రైవర్లను అదుపులోకి తీసుకుని విచారించారు. అనంతరం ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రాజన్న నిత్యాన్నదాన ట్రస్టుకు రూ. లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న దంపతులు

వేములవాడ టౌన్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): శ్రీరాజరాజేశ్వరస్వామి నిత్యాన్నదాన ట్రస్టుకు బుధవారం టీఎన్‌జీవో రాష్ట్ర కోశాధికారి ముత్యాల సత్యనారాయణగౌడ్, మాలతి దంపతులు బుధవారం ఆలయ కార్యాలయంలో ఒక లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు సంజీవ్ కుమార్‌కు అందజేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు.

పెన్షనర్ల బకాయిలు విడుదల చేయాలి

కరీంనగర్ టౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పదవీ విరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం అందించాల్సిన ప్రయోజనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రేవా) రాష్ట్ర కన్వీనర్ కోహెడ చంద్రమౌళి డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన రేవా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. 2024 మార్చి నుంచి ఇప్పటి వరకు పదవీ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన జీపీఎఫ్, జీఎస్ఐ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, కమ్యూటేషన్, గ్రాట్యూటీలో వంటివి అందలేదన్నారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వెంటనే ఇవ్వాల్సిన బకాయిలు అందక పెన్షనర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బకాయిల కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలు ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పెడచెవిన పెట్టడం దురదృష్టకరమన్నారు. ఉద్యోగ విరమణ బకాయిలు ఇచ్చే వరకు పోరాటం చేయాలని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు కూడా వెనకాడబోమని స్పష్టం చేశారు. అనంతరం రేవా రాష్ట్ర అడ్‌హక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

● రేవా రాష్ట్ర కన్వీనర్‌గా కోహెడ చంద్రమౌళి (కరీంనగర్), కో కన్వీనర్లుగా భరత్ సత్యనారాయణ (హైదరాబాద్), సి.జయరాం (ఖమ్మం), ఎస్.ధర్మేంద్ర (వరంగల్), కోశాధికారిగా కె.విశ్వపతి (నల్గొండ) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.



రేవా రాష్ట్ర అడ్‌హక్ కమిటీ బాధ్యులు

11న అరుణాచలం, రామేశ్వరానికి
ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

కళ్యాణ్‌నగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని బస్ డిపో నుంచి ఈ నెల 11న అరుణాచలం, రామేశ్వరానికి రెండు ప్రత్యేక సూపర్‌లగ్జరీ బస్సులను ఏర్పాటు చేసినట్టు డిపో మేనేజర్ నాగభూషణం తెలిపారు. 11న మధ్యాహ్నం గోదావరిఖని బస్టాండ్ నుంచి బయలుదేరే ఈ బస్సులు కాణిపాకం, అరుణాచలం, శ్రీరంగం, పలని, పాతాళశంభు, మధురై, రామేశ్వరం, విష్ణుకంచి, శివకంచి, జోగుళాంబ పదియాత్రల దర్శనం అనంతరం 18న గోదావరిఖనికి చేరుకుంటుందని అన్నారు. ఈ యాత్రలకు పెద్దలకు రూ.8వేలు, పిల్లలకు రూ.6వేలు నిర్ణయించినట్టు తెలిపారు. ఈ సర్వీసులకు 56789, 89898 నంబర్లతో రిజర్వేషన్‌లో ఉంచనున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని గోదావరిఖని, పెద్దపల్లి, కరీంనగర్ ప్రాంతాల భక్తులు వినియోగించుకోవాలన్నారు. వివరాలకు 7382847596, 7013504982 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

మానవత్వం చాటుకున్న జమ్మికుంట పోలీసులు



వాహనంలో ధాన్యం బస్తాలు ఎక్కిస్తున్న ఎస్ఐ సతీష్, సిబ్బంది

జమ్మికుంట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జిపై నుంచి మార్కెట్ యార్డుకు ఓ రైతు ధాన్యం బస్తాలు తీసుకువెళ్తుండగా ట్రాక్టర్ అదుపుతప్పి బస్తాలు కింద పడిపోయాయి. అందరు చూస్తూ వెళ్తున్నారు తప్ప రైతులకు ఎవరూ సాయం చేయడం లేదు. విషయం తెలుసుకున్న పట్టణ సీఐ ఎస్ రామకృష్ణగౌడ్ వెంటనే స్పందించి ఎస్ఐ సతీష్‌తో పాటు సిబ్బందిని సంఘటన స్థలం వద్దకు పంపించాడు. రైతు పరిస్థితి చూసి చలించిన ఎస్ఐ సతీష్ సిబ్బంది సహాయంతో ఓ ట్రాలీ తెప్పించి సిబ్బందితో కలిసి స్వయంగా ధాన్యం బస్తాలను అందులో వేశారు. అటు వైపుగా వెళ్తున్న ప్రజలు పోలీస్‌ల తీరు చూసి సెల్యూట్ పోలీస్ అన్నలు అంటూ వెళ్లడం విశేషం.



- మహిళా సంఘాలలోని నిరక్షరాస్యులకు చదువు
- పేదరిక నిర్మూళన సంస్థ ద్వారా వలంటీర్ల ఏర్పాటు
- ఇప్పటికే గ్రామాలకు చేరిన పుస్తకాలు
- ప్రతీ సభ్యురాలిని అక్షరాస్యురాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

సైదాపూర్, నవంబర్ 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా నిరక్ష రాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు వయోజన విద్యా శాఖ నవ భారత సాక్షరతా కార్యక్రమం ప్రారంభించింది. మొదట పేదరిక నిర్మూలన సంస్థ ఆద్వర్యంలో ఉల్లాస్ (చదువుకుందాం రండి...చదువు నేర్పుదాం పదండి) అనే కార్యక్రమం ప్రారంభించింది. ఇందులో భాగంగా వీవోఏల ద్వారా మహిళా సంఘాలలోని నిరక్షరాస్యులను గుర్తించారు. వారికి స్వచ్ఛందంగా చదువు నేర్పేందుకు వలంటీర్లను ఏర్పాటు చేశారు. సైదాపూర్ మండలంలో 39 గ్రామ పంచాయతీలుండగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో 864 మహిళా సంఘాలున్నాయి. అందులో 3,100 మంది నిరక్షరాస్యులైన సభ్యులను గుర్తించారు. వారికి చదువు నేర్పేందుకు 274 మంది వంటీర్లను ఏర్పాటు చేశారు. ఇప్పటికే నిరక్షరాస్యులకు చదువు నేర్పేందుకు సంబంధించిన పుస్తకాలు గ్రామాలకు చేరాయి. ఆయా వలంటీర్లకు పుస్తకాలు అప్పజెప్పారు.



నిరక్షరాస్యులకు చదువు నేర్పేందుకు ప్రభుత్వం ద్వారా గ్రామాలకు వచ్చిన పుస్తకాలు

ప్రస్తుతానికి 1,200 పుస్తకాలు వచ్చాయని అవి పంచి చదువు చెప్పడం ప్రారంభిస్తామని ఏపీఎం తిరుపతి తెలిపారు. ఈ ఉల్లాస్ కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యా పొందని 15 సంవత్సరాల పైన ఉన్న నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతారు. చదవడం, రాయడం, అంకెలు గుర్తించడం, కనీస సామర్థ్యాలతో కూడిన లెక్కలు రాయడం నేర్పిస్తారు. ప్రతీ సభ్యురాలిని అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో పేదరిక నిర్మూళన సిబ్బంది ప్రయత్నాలు చేస్తున్నారు. అభ్యాసకులు, స్వచ్ఛంద బోధకుల వివరాలు ఉల్లాస్ యాప్‌లో నమోదు చేస్తారు. ప్రతీ సభ్యురాలు కనీసం తన పేరు తాను రాసుకునే విధంగా, తన లెక్కలు తాను చేసుకునే విధంగా తీర్చిదిద్దుతామని ఏపీఎం తిరుపతి తెలిపారు.

నేటి నుంచి పత్తి కొనుగోళ్లు బంద్
- జిన్నింగ్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి

జమ్మికుంట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ), రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు సడలించాలని విన్నవించుకున్నప్పటికీ ఎలాంటి స్పందన లేక పోవడంతో గురువారం నుంచి పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు కరీంనగర్ జిల్లా జిన్నింగ్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షులు దోనకొండ మల్లారెడ్డి అన్నారు. బుధవారం జమ్మికుంటలో ఆయన మాట్లాడుతూ ఎల్-1, ఎల్-2, ఎల్-3 విధానంలో వెసులుబాటు కల్పించి అన్ని మిల్లులకు నడిచే విధంగా అలాట్మెంట్ ఇస్తామని సీసీఐ హామీ ఇచ్చిందని, కానీ అమలు చేయడం లేదన్నారు. ఫలితంగా జాబ్‌వర్క్ అలాట్మెంట్ కొన్ని మిల్లులకే జరిగి మిగితా మిల్లులకు జరుగక పోవడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన లేబర్‌కు పనిలేక తిరిగి వెళ్తున్నారన్నారు. ఎకరాకు 12 క్వింటాళ్లు ఉన్న పత్తి దిగుబడిని ఏడు క్వింటాళ్ల వరకు పరిమితం చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సీసీఐ, ప్రైవేట్ పత్తి కొనుగోళ్లను నిలిపి వేస్తున్నందున రైతులు గమనించి సహకరించాలని, పత్తి తీసుకువచ్చి ఇబ్బందులకు గురి కావద్దని సూచించారు.

ఆలయాల్లో ఘనంగా కార్తీక పూజలు


వేములవాడలో సాముహిక లక్ష దీపారాధన చేస్తున్న భక్తులు


ధర్మపురి వద్ద గోదావరిలో భక్తుల స్నానాలు


వెల్గటూరు కోటిలింగాల వద్ద గోదావరి నదిలో భక్తులు


వేములవాడలో దీపారాధన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ గరిమా అగర్వాల్


వేములవాడలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న ఎస్పీ మహేష్ బి. గీతే, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

వేములవాడ టౌన్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమి సందర్భంగా వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం రాత్రి అర్చకులు జ్వాలా తోరణం నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ప్రదోషకాల పూజ చేశారు. రాత్రి 10.15గంటలకు స్వామివారికి అర్చకులు మహాపూజ చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్తీకమాసోత్సవంలో భాగంగా రాజరాజేశ్వర ఆలయంలో ఉదయం స్వామివారికి 11మంది రుత్వికులతో మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. అనుబంధ పరివార దేవతలకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. రాజరాజేశ్వరస్వామి ఆలయంలో స్థానిక భక్తులకు కార్తీకపౌర్ణమి సందర్భంగా గర్భాలయ దర్శనం కల్పించినప్పటికీ ఉదయం 9గంటలకే నిలిపివేసి లఘు దర్శనం ఏర్పాటుచేశారు. కార్తీక దీపాలు వెలిగించి భక్తిప్రపత్తిని చాటారు. భీమేశ్వరాలయంలో స్వామివారికి కోడెల మొక్కులు చెల్లించి ఆర్జిత సేవలైన నిత్యకల్యాణం, సత్యనారాయణ వ్రతాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో రమాదేవి, బీజేపీ నాయకులు ప్రతాప రామకృష్ణ, వేదపండితులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

వేములవాడలో లక్షదీపోత్సవం

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని భీమేశ్వరాలయం, భీమేశ్వరసదన్‌లో బుధవారం రాత్రి కార్తీక లక్ష దీపోత్సవం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్, ఈవో రమాదేవి, ఎస్పీ మహేష్ బి. గీతే, ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి కార్తీక దీపాలు వెలిగించారు. అనంతరం ఇన్‌చార్జి కలెక్టర్, ఎస్పీలు భీమేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. సాముహిక దీపాలంకరణకు హాజరైన సుహాసీనులకు వాయినం పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇఇ రాజేష్, టౌన్ సీఐ వీరప్రసాద్, ఏఈవో శ్రీనివాస్, ఏఈ రామకృష్ణ, పర్యవేక్షకులు శ్రీనివాస్‌శర్మ, సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ, చింతపంటి కమలాకర్‌లు పాల్గొన్నారు.



ధర్మపురి వద్ద గోదావరి హారతి

ధర్మపురిలో కార్తీక శోభ

ధర్మపురి : ధర్మపురి క్షేత్రంలో కార్తీక పౌర్ణమి ఉత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గోదావరి నదిలో కార్తీక స్నానాలు ఆచరించి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి, అనుబంధ దేవాలయాలను దర్శించుకున్నారు. అంతకు ముందు గోదావరి నది పౌరోహితులచే సంకల్పాది పూజలు చేయించుకున్నారు. కార్తీక దీపాలు వెలిగించి గోదావరి నదిలో వదిలి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. యమధర్మరాజు ఆలయం వద్ద భక్తులు గండ దీపంలో నూనె పోసి భక్తి శ్రద్ధలతో పూజించారు. దేవాలయం ఆవరణలో గల ఉసిరిక చెట్టు వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ కుటుంబ సౌభాగ్యం కోసం లక్ష వత్తులు వెలిగించి, కార్తీక దామోదరుడికి పూజలు చేశారు. బ్రాహ్మణులకు దీప దానం చేసి కట్న కానుకలు సమర్పించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్తలు, సిబ్బంది భక్తులకు తగు సేవలు అందించారు. భరణి నక్షత్రం సందర్భంగా యమధర్మరాజు ఆలయం వద్ద వేదపండితులు, అర్చకులు స్వామి వారికి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, ఆయుష్య హోమం జరిపారు. అనేక మంది భక్తులు గండ దీపంలో నూనె పోసి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి నేతృత్వంలో ధర్మపురి, బుగ్గారం, గొల్లపల్లి, బీర్‌పూర్, సారంగాపూర్ ఎస్ఐలు ఉదయ్ కుమార్, సతీష్, రాజు, కృష్ణసాగర్‌రెడ్డి, గీత బందోబస్తు చేపట్టారు. ధర్మపురి వద్ద గోదావరి హారతి 15వ రోజు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.

కోటిలింగాలకు పోటెత్తిన భక్తులు

వెల్గటూర్ : కార్తీక పూర్ణిమ సందర్భంగా బుధవారం కోటిలింగాలకు భక్తులు పోటెత్తారు. గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు కార్తీక దీపాలు వెలిగించి గోదావరి నదిలో వదిలారు. కొందరు మహిళలు దీప దానాలు చేశారు. స్నాన ఘట్టాలపై ఇసుక శివ లింగాలు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ పార్వతీ కోటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి బారులు తీరారు. ఆలయ ప్రాంగణం లోని కాశీ శివలింగం వద్ద అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు నాగరాజు శర్మ, సంజీవ్ శర్మ, అన్వేష్ శర్మలులు భక్తులచే పూజలు జరిపించి ఆశీర్వచనాలు అందజేశారు.ఆలయ ఈవో కాంతారెడ్డి, చైర్మన్ పూదరి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేశారు. సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ఉమాసాగర్ బందోబస్తు నిర్వహించారు.


ధర్మపురి ఆలయంలో బారులుతీరిన భక్తులు

కొండగట్టులో గిరిప్రదక్షిణ


కొండగట్టులో గిరిప్రదక్షిణ చేస్తున్న భక్తులు

మల్యాల, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): : ప్రతి పౌర్ణమి రోజు కొండగట్టు అంజనేయస్వామి గిరుల చుట్టూ నిర్వహిస్తున్న గిరిప్రదక్షిణ బుధవారం నిర్వహించారు. హైదరాబాద్ చిలుకూరు బాలాజీ ఆలయంలోని శివాలయం ప్రధాన అర్చకులు సురేశ్ ఆత్మారాం మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గిరి ప్రదక్షిణకు వేలాది మంది భక్తులు హాజరై దిగువ కొండగట్టులో పూజలు నిర్వహించారు. గిరి ప్రదక్షిణ ముగిసిన అనంతరం కొండపైన స్వామి వారిని దర్శించుకున్నారు.

నిర్లక్ష్యం.. నిరుపయోగం
- అపరిశుభ్రతతో కొండగట్టు ఆలయ పాత కోనేరు


బండరాళ్లతో పాత కోనేరు


పాత కోనేరులో పేరుకున్న నాచు, చెత్త

మల్యాల, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): కొండగట్టు అంజనేయస్వామి ఆలయ పాత కోనేరు నిరుపయోగంగా మారింది. కొన్నేళ్ల క్రితం ఆలయం ఈశాన్య భాగంలో నూతన కోనేరును ప్రారంభించిన అనంతరం పాత కోనేరును వినియోగించకపోవడంతో మూలన పడింది. అయితే దాన్ని చదును చేసి వినియోగంలోకి తీసుకువచ్చే అవకాశం ఉన్నప్పటికీ పట్టించుకునే వారే కరువయ్యారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పాత కోనేరును మూసి అభివృద్ధి చేయాల్సి ఉండగా అలాంటి చర్యలు తీసుకోకపోవడంతో బండరాళ్లతో నిండిపోగా మరికొంత ప్రాంతం చెత్త, నాచుతో దర్శనం ఇస్తోంది. సమీపంలోనే ప్రసాద తయారీ కేంద్రం ఉండడంతో భక్తులు ఆసహానం వ్యక్తం చేస్తున్నారు.

లీజుకు కొండగట్టు అంజన్న భూములు
- దేవస్థానం ఈవో శ్రీకాంత్‌రావు
- దేవస్థానం భూముల పరిరక్షణకు చర్యలు



మల్యాల, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం పేరిట గల కొన్ని భూములను లీజుకు ఇవ్వనున్నట్లు ఈవో శ్రీకాంత్‌రావు తెలిపారు. దేవస్థానం కార్యాలయ సమావేశం మందిరంలో ఈవో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులు, ఆర్జిత సేవల టికెట్ల పెంపు తదితర వాటి గురించి వివరించారు. అంజన్న పేరిట సుమారు 350 ఎకరాలకు పైగా భూములు ఉండగా అందులోని కొడిమ్యాల మండలం రాంసాగర్‌లో గల 8 ఎకరాలు, దిగువ కొండగట్టు సమీపంలోని ముత్యంపేట పరిధిలోగల 3 ఎకరాల భూమిని లీజుకు ఇవ్వనున్నట్లు తద్వారా దేవస్థానం ఆదాయం సమకూరుతుందని అన్నారు. ఈ మేరకు నిబంధనలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. అలాగే దిగువ కొండగట్టులో ఆక్రమణకు గురి అయిన దేవస్థానం భూముల స్వాధీనానికి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు.

- **ఆర్జిత సేవల టికెట్ల రేట్లు పెంపు**

కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలోని ఆర్జిత సేవల టికెట్ల రెట్లను రెట్టింపు పెంపు చేస్తూ మరిన్ని కొత్తగా ఆర్జితసేవలను ప్రారంభించనున్నట్లు ఈవో శ్రీకాంత్‌రావు తెలిపారు. పెంచిన టికెట్ల ధరలను ఈ నెల 15 నుంచి అమలు చేయనున్నట్లు ఈవో తెలిపారు. టికెట్ల పెంపు భారం కానుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస వసతులు కల్పించకుండా టికెట్ల పెంపు చేపట్టడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. శాశ్వత అభిషేకం సేవను పది రెట్లు పెంచడం సరికాదని భక్తులు పేర్కొంటున్నారు.

- **ప్రజా సంబంధాల విభాగం ఏర్పాటు**

కొండగట్టులో భక్తులు, ప్రముఖుల సౌకర్యార్థం ప్రజాసంబందాల విభాగం ఏర్పాటు చేసినట్లు ఈవో తెలిపారు. సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయం కొండపైన గల బస్టాండ్ వద్ద నిత్యం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. సమ్మక్క, సారక్క జాతర నేపథ్యంలో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ఇబ్బందులు కలుగకుండా క్యూలైన్ తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయం ముందు గల రావి చెట్టు వద్ద దీపాలంకరణకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఈవోతో పాటు ఆలయ స్థానాచార్యులు కపీంధర్, ప్రధాన అర్చకులు జితేంద్రప్రసాద్, ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి, పర్యవేక్షకులు సునీల్, హరిహరనాథ్ తదితరులు ఉన్నారు.

● పెరిగిన ఆర్జిత సేవల రుసుములు

క్రసం	ఆర్జిత సేవ	ప్రస్తుత రుసుము	పెంపుదల రుసుము	టికెట్‌పై ఇచ్చు వస్తువులు
1.	చందనం పూజ	రూ.800	రూ.1500	కండువా, రెండు కనుములు, 400గ్రా. అభిషేక లడ్డు
2.	అంతరాలయ దర్శనం	రూ.400	రూ.800	కండువా, రెండు కనుములు, 100గ్రా. అభిషేక లడ్డు
3.	గండదీపం	రూ.5	రూ.10	నూనె ఇవ్వబడును
4.	శాశ్వత అభిషేకం	రూ.1116	రూ.10116	పది సంవత్సరాల వరకు
5.	11 రోజుల హారతి	రూ.250	రూ.516	

నూతనంగా ప్రవేశ పెడుతున్న పూజల వివరాలు

- సుప్రభాతసేవ - రూ.1000 - ఒక కండువా, రెండు కనుములు, 400గ్రా. అభిషేక లడ్డు
- వడమాల భోగము - రూ.116 - 5 వడలు, లడ్డు
- మన్యసూక్త హోమం- రూ.2000 - పూజాసామగ్రి, లడ్డు
- శనిగ్రహ పీడ నివారణ - రూ.1000 కండువా, రెండు కనుములు, 400గ్రా. అభిషేక పూజ లడ్డు

భక్తి శ్రద్ధలతో కార్తీక పూజలు

● భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు ● జిల్లా వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



మానసాదేవి ఆలయంలో భక్తులు

తిమ్మాపూర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జాము నుంచే భక్తులు ప్రత్యేక పూజల కోసం శివాలయాల్లో బారులుదీరారు. మండలంలోని ఎల్ఎండి కాలనీలోని శ్రీ మృత్యుంజయ ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. తెల్లవారు జాము 5గంటల నుంచే పెద్ద ఎత్తున్న మహిళలు, భక్తులు ఆయలయానికి చేరుకొని దీపాలు వెలగించారు.

గన్నేరువరం : మండలంలోని ఖాసింపేట మానసాదేవి ఆలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఆలయంలో భక్తి శ్రద్ధలతో భక్తులు దీపారాధన చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు పెండ్యాల అమర్‌నాథ్ శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో సామూహిక చండీహోమం నిర్వహించగా అధిక సంఖ్యలో దంపతులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాయంత్రం జ్వాల తోరణం, పల్లకి సేవ కన్నుల పండువగా నిర్వహించారు.

వీణవంక: మండలంలోని పలు గ్రామల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివాలయల్లో ఉదయన్నే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణాల్లో దీపాలు వెలిగించారు. నర్సింగాపూర్ గ్రామంలోని ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో ఆకాశ దీపోత్సవ కార్యక్రమం చేపట్టారు. కార్తీక దీపోత్సవ కార్యక్రమం చేపట్టారు. శివలింగం, ఓం, స్వస్తిక్, శంకు చక్రాలతో కూడిన విష్ణ నామం, జైశ్రీరామ్ రుపాల్లో దీపాల అలంకారణ చేశారు. ఆలయాలను దీపాలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో

కరీంనగర్ కల్చరల్: కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం భగత్‌నగర్ జడ్పీ క్వార్టర్స్ ఆవరణలోని అయ్యప్ప ఆలయంలో ఫలరస పంచామృతాభిషేకాలు, గణపతి హోమం నిర్వహించారు. సాయంత్రం పడిపూజ, అల్పాహార వితరణ చేపట్టారు. పౌర్ణమి నుంచి జనవరి 14వ తేదీ వరకు అభిషేక, హోమాలు, పడిపూజలు నిర్వహించనున్నారు. చైర్మన్ వై.అనిల్‌కుమార్‌గౌడ్, ఈవో కొస్న కాంతారెడ్డి, ధర్మకర్తలు తదితరలు పాల్గొన్నారు.



ఎల్ఎండీలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



ఎల్ఎండీలోని మృత్యుంజయ దేవాలయంలో భక్తులు



మానసాదేవి ఆలయంలో చండీహోమం

● న్యూస్‌బాక్స్

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గణేశ్‌నగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా గురువారం వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ వన్, టు, ఏడీఈలు శ్రీనివాస్ గౌడ్, లావణ్య తెలిపారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు సంతోష్ నగర్, శ్రీహరినగర్, కుర్మవాడ, బడిగుడి, పాల డెయిరీ, బుల్‌స్టేషన్, కాంగ్రెస్ భవన్, గణేష్‌నగర్, పీటీసీ, ఉదయం 8 గంటల నుంచి 10 వరకు హౌసింగ్ బోర్డు, విట్స్ కళాశాల, సుభాష్ విగ్రహం, వరహస్వామి ఆలయం, మారుతినగర్, బొమ్మకల్ రోడ్, వాటర్‌ట్యాంక్, ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఐబీ చౌరస్తా, సర్కస్ గ్రౌండ్, పద్మనాయక కల్యాణ మండప ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు.

ప్రమాద బీమా అందజేత

మానకొండూర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గట్టుదుద్దెనపల్లి ప్రసన్నాంజనేయ పురుషుల పొదుపు సంఘం సభ్యుడు ఎం.శివకుమార్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. రాజరాజేశ్వరీ పురుషుల పొదుపు సమితి పొరండ్ల అధ్యక్షుడు మాదన వీరన్న బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అతని కుటుంబ సభ్యులకు రూ. 2లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేశారు. పాలక వర్గ సభ్యులు పెంచాల రంగయ్య, శీలం రామయ్య, గొండ తిరుపతి, రాదారపు కుమార్, కోల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అవినీతిపై అవగాహన సదస్సు

భగత్‌నగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): నగరంలోని రేకుర్తి ఓ ప్రైవేట్ కళాశాలలో ఉమెన్ రైట్స్, కరప్షన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. నేషనల్ ఉమెన్ రైట్స్ చైర్మన్ దేవానం దనాయుడు, ఆకుల చందు, తిరుపతిరెడ్డి, గుంటి లక్ష్మణ్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

పెన్షన్ల పెంపు ఎప్పుడో?

(5వ పేజీ తరువాయి)

ఓపెన్ కాకపోవడంతో కొత్తగా మంజూరైన లబ్ధిదారుల జాబితాను అధికారులు విడుదల చేయడం లేదు. చాలా మంది దరఖాస్తులు పెన్షన్ల కోసం గతంలో దరఖాస్తు చేసుకున్నా మళ్లీ అర్జీలు పెడుతూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. కొంత మంది వృద్ధాప్య పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు ఇక మాకు పింఛన్ మంజూరు చేయరని ఆశలు వదులుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ మొత్తాన్ని పెంచాలని, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

బండి సంజయ్‌కి తపస్ ధన్యవాదాలు

భగత్‌నగర్, నవంబరు 5 (ఆంధ్ర జ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లింపునకు ముందకొచ్చిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు తపస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కట్టా రాజేశ్వర్, అన్నమనేని తిరుపతిరావు ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. పదోతరగతి విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా స్పందించలేదన్నారు. ఈ విషయాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తపస్ తీసుకెళ్లగా వెంటనే స్పందించారని తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

భగత్‌నగర్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి మండలం కమాన్‌పూర్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారుడు శంకరయ్య, పోచవ్వకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల స్వామిగౌడ్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్ర మనోహర్, మేడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

151వ ఎన్నీల ముచ్చట్లు



కార్యక్రమంలో మాట్లాడుతున్న పొన్నం రవిచంద్ర

కరీంనగర్ కల్చరల్, నవంబరు 5 (ఆంధ్ర జ్యోతి): తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో బుధవారం రాత్రి 151వ ఎన్నీల ముచ్చట్లు రచయిత్రి తోట నిర్మలారాణి ఆతిథ్యంలో నిర్వహించారు. ఇదే వేదికపై పెనుగొండ బసవేశ్వర్, తోట నిర్మలారాణి రచయిత రహీమొద్దీన్ కవిత్వ సంపుటి 'కలల రంగు'ను పరిచయం చేశారు. ఈ సందర్భంగా కఫిసొ అధ్యక్షుడు, సినీ విమర్శకుడు పొన్నం రవిచంద్ర మాట్లాడుతూ తెలంగాణ సాహిత్య సంప్రదాయానికి ప్రతి నెలా జరుగుతున్న సాహితీ కార్యక్రమాలు, చర్చలు నిజమైన కొనసాగింపు అన్నారు. సాహిత్యాన్ని సమాజాన్ని మెరుగుపరిచేందుకు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో గాజోజు నాగభూషణం, దామరకుంట శంకరయ్య, కూకట్ల తిరుపతి, విలాసాగరం రవీందర్, మెరుగు ప్రవీణ్, కళ్లెం లక్ష్మణ్, బాలకృష్ణ వరప్రసాద్, రాము, వేణు, రమణయ్య, నసీరుద్దీన్, చైతన్య, ఖాలిద్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో మైనార్టీలకు ప్రాధాన్యం

కరీంనగర్ అర్బన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్ అన్నారు. నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్‌ను బుధవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సిరాజు హుస్సేన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. మైనార్టీల పక్షపాతిగా వ్యవహరిస్తున్నదని ఇందుకు నిదర్శనమే అజారుద్దీన్‌కు మంత్రి పదవి లభించడమని అన్నారు. మైనార్టీలు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తారన్నారు.

హన్మంతరావు సేవలు చిరస్మణీయం

కరీంనగర్ అర్బన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు, డీసీఎంఎస్ మాజీ ఉపాధ్యక్షుడు, శంకరపట్నం మండల తాడికల్ సహకార సంఘం అధ్యక్షుడు కలకుంట్ల హన్మంతరావు(బాయి సాబ్) సేవలు చిరస్మణీయమని మాజీ ఎమ్మెల్సీ సంతోష్‌కుమార్, రైతు ప్రజాసంఘాల జేఏసీ నాయకుడు పొలాడి రామారావు అన్నారు. హన్మంతరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా కరీంనగర్‌లోని నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, బాయిసాబ్ అభిమానులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకుడు వహాజిద్దీన్, మాజీ కౌన్సిలర్ తిరుపతిగౌడ్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధిగా కుమారస్వామి



నియామక పత్రం అందజేస్తున్న కనకయ్య గౌడ్

సైదాపూర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధిగా సైదాపూర్ మండలం లస్మన్నపల్లికి చెందిన పెసరు కుమారస్వామి నియామకమయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ బుధవారం కుమారస్వామికి నియామకపత్రం అందజేశారు. బీసీ సంక్షేమ సంఘం సైదాపూర్ మండల అధ్యక్షుడు జంపాల భూపతి, నాయకులు తిరుపతి, సతీష్, ఈరాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉప ఎన్నిక ప్రచారంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి, సుడా చైర్మన్



ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని తెలిపారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని దోచుకో, దాచుకో అన్నట్లు పాలన సాగించి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. ఈ ఎన్నికల ప్రచారంలో తిమ్మాపూర్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ అర్బన్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. నియోజక వర్గంలోని ఎల్లారెడ్డిగూడ 97వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో సిటీ కాంగ్రెస్ నాయకులు కొట్టె ప్రభాకర్, కీర్తి కుమార్, ఉప్పరి అజయ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డి

నేటి నుంచి జోనల్ స్థాయి క్రీడలు

మానకొండూర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మానకొండూర్‌లోని గురుకుల పాఠశాలలో గురువారం నుంచి 8వ తేదీ వరకు 11వ జోనల్ స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం తెలిపారు. పోటీల్లో కరీంనగర్‌లోని మానకొండూర్, జమ్మికుంట, రుక్మాపూర్, సిరిసిల్లా జిల్లాలోని బోయినిపల్లి, ముస్తాబాద్, సిద్దిపేట్ జిల్లాలోని అల్వాల్, దుబ్బాక, కొండపాక, వర్గల్, చిన్నకోడూర్, హుస్నాబాద్, చేర్యాల్, కోహెడ గురుకుల పాఠశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. పోటీలలో 1105 మంది క్రీడాకారులు, 28 పీఈటీలు, 52 ఎస్కార్ట్ పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

ఆధ్యాత్మికతలో కరీంనగర్ ముందంజ



చిన జీయరుస్వామితో అసోసియేషన్ బాధ్యులు

కరీంనగర్ కల్చరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక రంగంలో కరీంనగర్ జిల్లా ముందంజలో ఉంటుందని త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయరుస్వామి అన్నారు. బుధవారం కరీంనగర్, ముఖరంపురలో పద్మనాయక వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన పద్మనాయక ఏసీ కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్యాయం, అక్రమాలు పెరిగి ధర్మానికి భంగం కలుగుతున్న సందర్భంలో భగవద్రామానుజులు విశిష్టాద్వైత సంప్రదాయంతో సమాజానికి దిశా నిర్దేశం చేశారన్నారు. ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు. ధర్మం, దైవం, దేశం ముఖ్యమని, వాటి అభివృద్ధికి భంగం కలుగకుండా కాపాడుకోవాలని అన్నారు. కరీంనగర్‌లో ఎందరో భక్తి చింతనాపరులు ఉన్నారని, వికాసతరంగిణి, జెట్, ఆరోగ్య విభాగాలు, ఇతరత్రా సామాజిక సేవా కార్యక్రమాలకు అందరూ అండగా నిలుస్తున్నారని అన్నారు. అనంతరం చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు జువ్వాడి వేణుగోపాలరావు, చీటి ప్రకాశ్ రావు, ఉపాధ్యక్షుడు గంద్ర సంపత్‌రావు, సంయుక్త కార్యదర్శి బోయినపల్లి భూపతిరావు, కోశాధికారి నిమ్మనేని భీంరావు, సభ్యులు జువ్వాడి అనిల్‌కుమార్, సుంకిశాల సంపత్‌రావు, జోగినపల్లి రాజగోపాలరావు, తాండ్ర అశోక్‌రావు, వాల శంకర్‌రావు, జూపెల్లి మాధవరావు, పల్లెపాటి వేణుగోపాలరావు, చిట్నేని మోహనరావు, చిట్నేని రఘురాంరావు, అయిల్నేని సుధాకరరావు, బోయిపల్లి గీత, గంద్ర మంజుల, వికాసతరంగిణి బాధ్యుడు గౌతమరావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఆర్చరీకి అల్ఫోర్స్ విద్యార్థి



విద్యార్థిని అభినందిస్తున్న నరేందర్‌రెడ్డి

భగత్‌నగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్ ఆర్చరీ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి కూన మానికేశ్వర్ ఎంపికయ్యాడు. బుధవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో విద్యార్థిని విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా నెల్లికోడూరులో ఎస్‌జీఎఫ్ అండర్-17 విభాగం బాలుర అర్చరీ పోటీల్లో ప్రతిభ చాటాడని తెలిపారు. ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ టౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన దివ్యాంగులు, దివ్యాంగుల సంక్షేమం కోసం కృషిచేసిన వ్యక్తుల నుంచి రాష్ట్రస్థాయి అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి ప్రకటనలో తెలిపారు. డిసెంబరు 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో ఎంపికైన వారికి అవార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగలవారు ఈనెల 15లోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

108 సిబ్బందికి అభినందన



అభినందిస్తున్న మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్

సుభాష్‌నగర్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): సకాలంలో క్షతగ్రాతులను ఆస్పత్రులకు తరలించిన 108 అంబులెన్స్ సిబ్బందిని మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ బుధవారం అభినందించారు. మంగళవారం తిమ్మాపూర్ రేణిగుంట బస్సు ప్రమాద ఘటనలో గాయపడిన వారిని ఐదు 108 వాహనాల్లో తరలించినట్లు చెప్పారు. వారం రోజులుగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయిని, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంబులెన్స్‌లలో ఆక్సిజన్ ఉండేలా చూసుకోవాలన్నారు.

ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం



దుద్దెనపల్లిలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ తిరుపతిరెడ్డి

సైదాపూర్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): సైదాపూర్ మండలంలోని వెన్కేపల్లి విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రాలలో ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని ఎల్ఎస్‌సీఎస్ చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని తమ సంఘం పరిధిలోని దుద్దెనపల్లి, వెంకటేశ్వర్లపల్లి, గొల్లగూడెం, పెరుకపల్లి, శివారంపల్లి, సర్వాయిపేట, ఘనపూర్, రాయికల్, బొమ్మకల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొనుగోలు సెంటర్ల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని, తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామన్నారు. రైతుల తప్పని సరిగా తేమ శాతం పాటించాలన్నారు. సీఈవో శ్రీధర్, రైతులు పాల్గొన్నారు.

ఊపందుకున్న ధాన్యం కొనుగోళ్లు

గంగాధర, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): వాతావరణం పొడిగా మారడంతో ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. మండల వ్యాప్తంగా ఐకేపీ, కురిక్యాల, గంగాధర వ్యవసాయ పరపతి సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు జరుపుతున్నారు. ఇప్పటికి మండల వ్యాప్తంగా నలభై శాతం కోతలు పూర్తి కాగా ధాన్యంతో కొనుగోలు కేంద్రాలు నిండిపోయాయి. ముందుగా కోతలు కోసిన రైతుల ధాన్యం ఆరబెట్టగా తూకానికి సిద్ధంగా ఉన్నాయి. అయితే గత కొన్నిరోజులుగా తుపాను ప్రభావంతో వర్షాలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. కేంద్రాల్లో ఆరిన ధాన్యం తుఫానుతో తడిసింది. రెండురోజులుగా వాతావరణం ఎండతో పొడిగా ఉండి ధాన్యం తూకానికి వచ్చింది. దీంతో రైతులు తూకం కోసం ఎదురు చూస్తున్నారు. మరోవైపు వాతావరణం పొడిగా ఉండగా కోతలు ఊపందుకున్నాయి. స్థలం దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

అకాల వర్షాలతో అన్నదాతలు ఆగం

హుజూరాబాద్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): అకాల వర్షాలతో అన్నదాతలు ఆగమవుతుంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వం, మంత్రులు పదవుల కోసం పాకులాడుతున్నారని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. మొంథా తుఫాను కారణంగా హుజూరాబాద్ నియోజకవర్గంలోని రైతులందరూ కన్నీళ్ల పర్యంతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి గాలి మోటర్లలో తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నాడని, ఇంత వరకు రైతులకు సాయం అందించకపోవడం దుర్మార్గమని అన్నారు. హుజూరాబాద్‌తోపాటు అనేక జిల్లాల్లో లక్షలాది ఎకరాల్లో వరి, పత్తి పంటలకు నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. తక్షణమే నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేలు ప్రకటించి ఆదుకోవాలన్నారు. నిబంధనలు పెట్టకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

ఆలయాల్లో సత్యనారాయణస్వామి వ్రతాలు



హుజూరాబాద్‌లో వ్రతాలు చేస్తున్న భక్తులు

హుజూరాబాద్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ పట్టణంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం సత్యనారాయణస్వామి వ్రతాలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.పట్టణంలోని కిందివాడ, బోర్నపల్లిలోని శివాలయాల్లో ఉదయం భక్తులతో కిటకిటలాడాయి. పాటి మీద ఆంజనేయ స్వామి ఆలయంలో పెద్దఎత్తున సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు చేశారు. సాయంత్రం ఇళ్ల ముందు టపాసులు కాల్చారు.

ఇల్లందకుంట : ఇల్లందకుంట మండల కేంద్రంలోని అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ సత్రంలో సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 27 సామూహిక జంటలతో అంగరంగ వైభవంగా వ్రతాలు చేశారు. నగేష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వేణు, వెంకటసతీష్, రాంబాబు, శివకుమార్, సాంబమూర్తి, రవీందర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

రెండు పుస్తకాల ఆవిష్కరణ



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న నందిని సిధారెడ్డి

కరీంనగర్ కల్చరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : భవానీ సాహిత్య వేదిక, కళా సంగీత నాట్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్, త్యాగరాయ గానసభలో రెండు పుస్తకాలను ఆవిష్కరించారు. నమిలకొండ నాగేశ్వరరావు రచించిన అక్షర రథం, వైరాగ్యం ప్రభాకర్ సంపాదకత్వంలో వచ్చిన నాకు నచ్చిన నా కవిత పుస్తకాలను సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు నందిని సిధారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూఊ వెలుగులోకి తీసుకెళ్లేదే కవిత్వమని, స్పందించే హృదయం కలవారే కవులని అన్నారు. మనసులను కదిలించి మనుషుల్లో మార్పు తెచ్చే కవి సమాజానికి దిక్సూచి అన్నారు. అంతకుముందు కవులను సన్మానించారు. తెరసం అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం, జంట నగరాల శాఖ తెరసం అధ్యక్షుడు శ్రీరాములు, టీఎన్‌జీవో మాజీ అధ్యక్షుడు దేవీప్రసాద్, శేషం సుప్రసన్నా చార్యులు, పాణ్యం దత్తశర్మ, నరసింహారావు ఉన్నారు.

నేడు విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు

కరీంనగర్ టౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో గురువారం టీ సాట్, తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం సంయుక్తంగా ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస (బాలవక్త), క్విజ్ పోటీలను నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు నలుమాసు సుదర్శనం, ప్రధాన కార్యదర్శి రాపల్లి శ్రీనివాస్, కోశాధికారి అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. క్రమశిక్షణలో తల్లిదండ్రుల పాత్ర అనే అంశంపై ఉపన్యాస, సేవ్ ప్లాస్టిక్ సేవ్ ద ఎన్విరాన్‌మెంట్ ప్లాస్టిక్ నిషేధించడం, పర్యావరణాన్ని కాపాడడం అనే అంశంపై వ్యాసరచన, కరెంటు అఫైర్స్, వివిధ సబ్జెక్టులపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు.

రోడ్డు భద్రత శిక్షణకు రాహుల్

కరీంనగర్ అర్బన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రోడ్ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్టీఏ మెంబర్స్(రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ)కు రోడ్డు భద్రత అంశాలపై యూనిసెఫ్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌డీన్‌లతో శిక్షణ నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఖైరతాబాద్‌లోని హోటల్‌లో ఏర్పాటు చేసిన శిక్షణకు ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ హాజరయ్యారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రవాణాశాఖ అధికారులతో సమన్వయం చేసుకునేలా పలు అంశాలను వివరించారు.